# ఎర లోని గాలం

–'హిమబిందు'

వారం రోజులనుండి తనలో తాను కుమిలి పోతూ విలవిల్లాడిపోయిన స్రవంతి, విషయాన్ని అతని ముందుంచింది. కనుబొమ్మలు చిట్లించి చూస్తుంటే తెలియని భయం తరుముకురాగా పెదవులు నాలుకతో తడుపుకుంటూ అతన్నే చూసింది.

వంకరగా నవ్వుతూ తాళం చేతుల గుత్తిని పైకెగరేసి పట్టుకుంటూ ఆడుకుంటుంటే అలాగే చూస్తూ రెండు నిముషాలు గడిపింది.

"ఏమిటి మాట్లాడరు?"

"మాట్లాడేదేముంది?"

నిర్లక్ష్యంగా అంటున్న అతన్ని తేరపార చూసింది తెల్లబోతూ... మరుక్షణం పెద్ద పెద్ద ఆ కళ్లనిండా కన్నీళ్లు నిలిచాయి.

ఎన్నో సంఘటనలు చూసింది, విన్నది. కథలు చదివింది. సినిమాలు చూసింది. ఆడపిల్లలు యిలా ఎందుకు మోసపోతున్నారని ఎన్నోసార్లు ఆలోచించింది. అన్నీ తెలిసిన తనే మోసపోయిందన్నమాట.

మగవాడు వేసే గాలానికి ఎరల్లా చిక్కుకు పోతున్నారని వాపోయేది ఆనాడు. కానీ ఈనాడు తనే ఎంతో మంది ఆడ పిల్లల్లా ఎరగా అయింది. తనో గొప్ప దానిగా భావించుకునేది ఎప్పుడూ. అన్నీ తెల్సినదాన్నని నిర్భయంగా వూహించుకునేది. ఏనాడూ తను తప్పు చేయదు అనే నమ్మకం వుండేది.

పాషాణంలా వుండే తన వెంటపడి మనసుమార్చి నమ్మించి పెళ్లిదాకా తీసుకువచ్చి...

'తనను ఎన్ని విషయాల్లో సంతోష పెట్టలేదు?'

'నిర్మలమయిన మనసుతో పొగుడుతుంటే తను సిగ్గుతో ఎన్నిసార్లు ముఖం చాటు చేసుకోలేదు?'

"నీకోసమే నేను బ్రతుకుతున్నది. ప్లీజ్ సిగ్గుపడకు... ఆ కవ్వింపుకు నేను తట్టుకోలేను."

"డియర్ ఎన్నాళ్లు ఈ విరహం పెళ్లి చేసుకుందాం... ఊఁ అప్పుడే ఎంతసిగ్గు" అంటూ చెవిలో ఎన్ని గుసగుసలు.

ఎన్ని మాటలు... ఎన్ని చేష్టలు. నమ్మించి నమ్మించి గొంతుకోయటం అంటే యిదేనేమో...?

బుగ్గలమీదుగా కన్నీళ్లు జారుతుంటే తెలివి వచ్చినట్లయింది. ఉలిక్కిపడి చుట్టూ చూసింది. అతనులేడు. పది నిముషాలు చూసింది అతను రాలేదు.

మరోసారి కలవ వచ్చుని యింటికి వచ్చేసింది.

"ఏంటే అమ్మా నీరసంగా కన్పిస్తున్నావ్..." తల్లితో తలనొప్పిగా వుందని చెప్పి గదిలోకి వచ్చిపడుకుంది. క్షణం క్షణం అతనే గుర్తురాసాగాడు ఆమెకు. పెదవుల పై అతని పెదవుల స్పర్శ, శరీరం అతని చేతుల్లో... ఛీ ఛీ... ఊహలకే జుగుప్స అన్పించసాగింది. ప్చ్... కానీ ఆ రోజు ఏదో బలహీనమైన క్షణంలో... జరగకూడనిది జరిగిపోయింది. దాని ప్రతిఫలం...? యిప్పుడు... అందరూ వేలెత్తి చూపే విధంగా జీవితంలో పెళ్లి అనేది లేకుండా... తల్లితండ్రి ఆత్మహత్య చేసుకోటానికి కారణంగా... హే భగవాన్... అదురుతున్న కణతలను మునివేళ్లతో నొక్కుకుంది. కణతల మీదుగా జారుతున్న కన్నీటి బొట్లలా ప్రేమ పేరుతో ఒక్క సంఘటనా జరిగిపోయింది.

స్రవంతికి ప్రభాకర్ బాంక్‌లో పరిచయం అయ్యాడు. పదివేలు ఎఫ్.డి.వేయటానికని వచ్చాడు. స్రవంతితో నాలుగు నిముషాలు మాట్లాడాడు. అడపాదడపా బాంకుకు వస్తూనే వుండేవాడు.

ఒకరోజు యింటికి వచ్చాడు—ఏదైనా లోన్ యిప్పిస్తారా అని. అతను యింటికి రావటం నచ్చలేదు స్రవంతికి. అయినా బాగుండదని 'వీలు చూసి మా మేనేజర్ని అడుగుతా'నని చెప్పి పంపేసింది. వారం రోజుల తర్వాత అతను కలిస్తే 'సారీ' చెప్పింది.

భానుమూర్తిగారికి వాసవి, స్రవంతి యిద్దరే పిల్లలు. ఐదేళ్ల క్రితం వాసవి పెళ్లి చేశారు. స్రవంతి చదువులో యింటలిజెంట్. కానీ కాస్త భయస్తురాలు. కాలేజీ చదివే రోజుల్లో అతి జాగ్రత్తగా వుండేది. ఏ చిన్న గొడవ జరిగినా తల్లితండ్రి తట్టుకోలేరని.

డిగ్రీ పాస్‌కాగానే అయినవాళ్లను పరాయివాళ్లను దేబిరించారు స్రవంతికి సంబంధంకోసం. కట్నం దగ్గర ఆగిపోయాయి అన్నీ. ప్రైవేట్ ఉద్యోగం. పెద్ద పిల్ల పెళ్లికి అయిన అప్పు ఐదేళ్లయినా ఎక్కువగా తీరలేదు.

స్రవంతి పెళ్లి అనుకుంటేనే గుండె దడగా వుండేది ఆయనకు.

స్రవంతి బాంకులో పరీక్షలు రాసి సెలక్ట్ అయింది. కొన్నాళ్లు పోస్టింగ్ దూరంలో యిచ్చారు. తల్లి వెళ్లివుంది కూతురికి తోడుగా. వారితో వారితో పరిచయాలు పెంచుకుని ఎలాగైతేనేం ఉన్న వూరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకుంది.

కట్నం ఒక్క రూపాయి కూడా తగ్గించని వారంతా గర్ల్‌లోన్ మరేదో లోన్ అని వెంటపడేవారు. ప్రయత్నిస్తానని చెప్పి తప్పించుకునేది. నిజానికి యిప్పించటం స్రవంతికి యిష్టం వుండకపోయేది. అయినవాళ్లు కాని వాళ్లు అనికాకుండా ఎవరికి ఏ సహాయం చేసేది కాదు వీలువున్నా...

ఏదో యిలా వుంటూ నెలజీతం అందుకుంటే చాలు అని అనుకునేది.

"నాన్నగారూ..."

"ఏమిటమ్మా?"

"అన్నమానం అతను మన యింటికిరావటం ఏం బాగుంటుంది?"

"వస్తే ఏమయిందమ్మా... ఊరికి కొత్తవాడు. బిజినెస్ మైండ్ అని నన్ను మెచ్చుకుంటావుగదా అదే అతనికీ నచ్చింది. ఊళ్లో ఎంతమంది గొప్ప గొప్పవాళ్లు లేరు. అతనికి మనం నచ్చాం. మన యింటికి వస్తున్నాడు. కుర్రాడు బుద్ధిమంతుడు. ఏవో సలహాలు అడగటానికి వస్తున్నాడు రావద్దని ఎలా అనగలం చెప్పు. ఈ వూళ్లో మెడికల్‌షాప్ పెడదామనుకుంటున్నాడట..."

"మీ యిష్టం"

అలా అన్నది గానీ ప్రభాకర్ రావటం స్రవంతికి ఏ మాత్రం యిష్టం వుండేది కాదు. ఏదో బిజినెస్ చేస్తాడని తెల్సుగాని ఏం బిజినెస్సో తెలియదు. పరిచయస్తులు, అయినవాళ్లు ప్రాణానికి ప్రాణంలో వుండే వారిలోనే ఎన్నో మోసాలు. యిక ఏమీ తెలియని వ్యక్తి వ్యక్తిత్వం యిలా అని అంచనా ఎట్లా వేసుకోవటం...? అతను తరచు యిలా వస్తుంటే ముఖ్యంగా మొదలయ్యేది పుకారు. కారుకన్నా వేగంగా పరిగెత్తే శక్తిగలది. తల్లి తండ్రి ప్రతి విషయంలో తన కనుకూలంగా వుండమనటం యిష్టంలేక మౌనంగా వుండిపోయేది.

నెలరోజుల్లో తల్లితండ్రి అభిమానం సంపాదించుకున్నాడు. మరో ఆరునెలల్లో తనలో లేని కోరికలు రేపి తెలియని మనసుకు ఏవేవో తెలియచెప్పి మనసులో తిష్ఠ వేసుకుని కూర్చున్నాడు. యిందులో రహస్యం ఏమీలేదు. తల్లితండ్రికి కూడా తెల్సు. అతను వచ్చినప్పుడు కాబోయే అల్లుడు అని ట్రీట్ చేసేవారు.

ఒకరోజు అతను అన్నా వదినను తీసుకుని వచ్చాడు. వాళ్లు స్రవంతికి పూలు పళ్లు పెట్టి మాపిల్ల అనిపించుకున్నారు. అత్తామామలేకున్నా పెద్ద దిక్కు అన్నా వదినా అయినా వున్నారు అని సంతోషపడ్డారు తల్లి,తండ్రి.

మరో నాలుగు నెలల్లో పెళ్లి. తల్లితండ్రి లేని సమయంలో వచ్చాడొకరోజు. ఆ రోజే స్రవంతి జీవితంలో చేదు జ్ఞాపకంగా మిగిలింది. తియ్యటిమాటలు అయిపోయాయి. పొగడ్తలు అయిపోయాయి. అలగటం బ్రతిమాలించుకోవటంతో మొదలయింది అతనిలోని పైశాచిక కోరిక. వద్దనలేక, అవుననలేక ఏటూతేల్చుకోలేని అయోమయావస్థలో పడిపోయింది. అతని మాటలకు చేష్టలకు ఘోరంగా లొంగిపోయింది స్రవంతి.



ఎంతో ఖచ్చితమైన అభిప్రాయాలున్న స్రవంతి. యిది తప్పు అని ఒకరు చెప్పగలిగే తెలివితేటలు, శక్తివున్న స్రవంతి అతని ముందు ఓడిపోయింది.

నాలుగు నెలలు గడిచాయి. అతను రెండు నెలల నుండి రావటం చాలావరకు తగ్గించాడు. తల్లితండ్రి అడిగినా ఏదో చెప్పేవాడు. వాళ్ళు నమ్మేవాళ్ళు... స్రవంతి లోనే ఏవేవో చెడు ఆలోచనలు.

"స్రవంతీ స్నానం చేయరాదమ్మా!..."

"ఆఁ... చేస్తానమ్మా" ఓపికలేకున్నా లేచి బాత్‌రూమ్‌లోకి నడిచింది. స్నానం చేసి వచ్చినా హాయిగా ఫీల్‌కాలేకపోయింది. శారీరకంగా కలిగిన అలసటకు స్నానం రిఫ్రెష్‌మెంట్. మానసికంగా అలసినప్పుడు సమస్యకు పరిష్కారం. నీ విషయం పూర్తిగా నాది అనే భారాన్ని మీద వేసుకునే అండ అవసరం. అదే రిఫ్రెష్‌మెంట్.

ప్రభాకర్ మనస్తత్వం యింత నీచమయినదా... ఓహ్ తనకేది దారి. ఈ విషయం అమ్మానాన్నకు తెలిస్తే ఎంతగా కృంగిపోతారు? జీవితంతో సంతోషం ఆగిపోదూ... ఉద్యోగం వుంటుందనే గానీ ఏవగింపు, కన్నీరు, కఠినమయిన మాటలు... యిలా ఎన్ని తట్టుకోగలగాలి?

అసలే తను ఏ విషయంలో ఏ సమస్య ఎదురవుతుందో అని క్షణం క్షణం ఆగిపోతూ వెనక్కు తిరిగి జీవితంలో గడిపిన రోజుల్ని తలచుకుని తృప్తిపడేది.

చదువుతున్న పుస్తకంలాంటి జీవితంలో చదివిన పేజీల్ని మరీ మరీ చదివి ముందుకుసాగిపోయేది. అంత జాగ్రత్తగా 'గాలి దీపంలాంటి ఆడపిల్ల జీవితాన్ని రెండు చేతులు అడ్డం వుంచి కాపాడుకోవాలి' అనుకుంటూ దాన్ని తన జీవితంలో కూడా అన్వయించుకున్నా చివరికి జరిగింది, ఎంతోమందిలాంటి కథే. ఒకరి సానుభూతిని పొందే కథే. ఒకరి హేళనలను భరించే కథే.

తెల్లవారి బాంక్‌కు సెలవు పెట్టింది.

"శనివారం గదే... ఒక్కపూటకోసం సెలవఎందుకు ఈ సెలవ సోమవారం పెట్టుకోవచ్చుగదా..." తల్లి అడుగుతుంటే మౌనంగా వుండిపోయింది.

మనసు బాగాలేదు. వెళ్లి తాను పనిచేయలేదు మళ్ళీ పడుకోవాలన్పించింది. పడుకుంటే తల్లి ఏం అడుగుతుందో అని భయం వేసి కుర్చీలో కూర్చుని పేపర్ చూసుకోసాగింది.

మనసంతా అతనిమీదే. అతను చేసిన మోసంమీదే. లేకుంటే సరదాగా ఏడిపించటానికి అలా చేసివుంటాడా? ఆ వూహే ఎంతో తెప్పరిల్లేలా చేసింది?

"ఏమిటే అమ్మా అట్లా వున్నావ్" కాఫీ అందిస్తూ అడుగుతున్న తల్లివేపు ఏడవలేక నవ్వుతున్నట్లుగా చూసింది.

"ఏంలేదమ్మా కాస్త తలనొప్పిగా వుంది."

"జ్వరంగానీ రాలేదుగ దా" తల్లి మెడ, చేతులు అదిచూస్తుంటే నవ్వుకుంది స్రవంతి.

ఎన్నాళ్లని మనసులో దాచుకోగలదు. బయటపడిన ఆనాడు-ఆనాడు... అమ్మా నాన్న... రాబోతున్న ఏడుపును వళ్లమధ్యే దాచుకుంది.

తల్లి ఖాళీ కప్పు తీసుకుని వంటగదిలోకి వెళ్లగానే మళ్లీ ఆలోచనల్లో పడిపోయింది. ఎంతోసేపు అలా కూర్చోలేకపోయింది. ప్రభాకర్‌తో మాట్లాడితేనే తన మనను ఎంతో కొంత ప్రశాంతంగా వుండగల్గుతుంది. విషయం కొంత క్లియర్ అవుతుంది. తల్లితో చెప్పి ప్రభాకర్ రూమ్‌కు వెళ్లింది. తాళం వేసివుంది. ఉసూరు మంటూ తిరిగి వచ్చేసింది. సాయంత్రం వేళ మరోసారి వెళ్లింది. అప్పుడూ తాళం వేసేవుంది.

ఆ రాత్రి నిద్రపోలేకపోయింది. తెల్లవారి లేస్తుంటేనే వళ్లు నొప్పులుగా అన్పించింది. తల్లితండ్రి గాబరావడ్డారు. తొమ్మిది గంటల సమయంలో 'హాస్పిటల్‌కు వెళ్లి వస్తా' అని బయల్దేరింది.

సందు తిరుగుతుంటే కళ్లు తిరిగాయి స్రవంతికి. పడిపోతానేమో అనుకుంటూ అక్కడ కన్పించిన బేసుమ ట్టంమీద కాసేపు కూర్చుంది. లేని ఓపిక తెచ్చుకుని మరికాసేపు నడిచింది.

అతని రూమ్‌వైపు చూసింది. తలుపులు తెరిచే వున్నాయి. అమ్మయ్య అనుకుంది. మెత్తగా అడుగులు వేస్తూలోపలికి వచ్చింది. బెడ్‌మీద పడుకొని ఏవో ఫోటోలు చూస్తున్నాడు. గుమ్మంలో నిల్చుని వున్న స్రవంతిని చూసి 'హాయ్' అంటూ సన్నగా ఈలవేసి కళ్లెగరేస్తూ లేచి కూర్చున్నాడు.

అతను కూర్చోమనకుండానే కుర్చీలో కూర్చుంది.

"ఏమిటి మీ ఉద్దేశ్యం..." సూటిగా చూస్తూ అడిగింది.

"ఉద్దేశ్యమేముంది నదుద్దేశ్యమే. మీ వాళ్లు నీ పెళ్లి చేయలేకపోతున్నారని తెలిసింది. అందుకే ఎగిరివచ్చి యిక్కడవాలాను. అందాన్ని అస్వాదించటం నా హాబీ."

"జీవితాలని నలిపివేయటం నీ హాబీ అన్నమాట."

"యస్. చాలా ఆలస్యంగా తెల్సుకున్నావ్. అ—యింతకూ దేవిగారు తల్లికాబోతున్నారు" కడుపు వైపు చూస్తూ పెద్దగా నవ్వుతుంటే రోత అన్పించింది స్రవంతికి. కన్నీళ్లు రాబోతుంటే వాటిని వెనక్కు నెట్టి దృఢంగా మానసిక ధైర్యం తనకు తానే చెప్పుకోసాగింది.

ఎంత ప్రేమ కురిపించాడు తనపై

ఎన్ని తీయని మాటలతో తన మనను గెల్చుకున్నాడు. యిదంతా తనను అగాధంలోకి త్రోసి వేయటానికేనా.

జరిగిపోయిందేదో జరిగిపోయింది. జరగాల్సినది చూసుకోవాలి యిక!

ఆరిపోతున్న పెదవులను నాలుకతో తడువుకుంటూ బలహీనంగా అంది.

"మీ అన్న వదినలకి ఈ విషయం తెలియజేస్తాను."

మరోసారి పెద్దగా గల గల నవ్వాడు. అర్థంగానట్లుగా చూసింది స్రవంతి.

"ఏ అన్నా వదినా నాకు లేరు."

"మరి!"

"డబ్బిస్తే అన్నా వదినలా యాక్షన్ చేసి వెళ్లిపోయిన వాళ్లు" అతనైతే తాపీగా చెప్పాడు గానీ అది విన్న స్రవంతి చిగురుటాకులా వణికిపోయింది.

వెన్నెల్లో డాబా మీద ఎన్ని వూసులు... కాబోయే భార్యగా ఎన్నెన్ని కానుకలు.

కేవలం తనను లొంగదీసుకోవటానికేనన్నమాట అతను యింత ప్రేమ చూపించింది. ప్రేమ పేరుతో జీవితాన్ని కాలరాశాడు. ఎంత మోసం. అతని అన్నా వదిన అతని సొంతవాళ్లుకాదా, కిరాయికి వచ్చినవాళ్లా?

వణుకుతున్న పెదవుల్ని రాబోతున్న ఏడుపును అతి కష్టంమీద నిగ్రహించుకుంది.

"అయితే ఏం చేయాలనుకుంటున్నారు?"

"నీకూ నాకూ యిక ఏ సంబంధం లేదంటున్నాను. నా జీవితం నాది నీ జీవితం నీది అంటున్నాను. యింకో విషయం చెబుతున్నాను. పెళ్లిచేసుకోవాలనే ఉద్దేశం వుంటే నీకన్నా ముందు ఆరుగుర్ని పెళ్లి చేసుకోవాల్సి వచ్చేది. అర్థం అయిందనుకుంటాను. నువ్వు నెంబర్ ఏడు. సెవన్. ఏడ్చుకుంటూ కూర్చోక హాయిగా పెళ్లిచేసుకుని పిల్లాపావల్నికని యాంత్రికమయిన జీవితం సాగించు."

హితబోధలా చేస్తున్న అతన్ని అసహ్యంగా చూసింది. ఎన్నో తిట్టాలనుకుంది. గోలగోల చేయాలనుకుంది. కానీ ఏమిటి ప్రయోజనం అని ఆలోచిస్తే, ఏదీ చేయలేకపోతుంది.

ముళ్లకంపమీద పడిన బట్టను మెల్లగా తీసుకోవాలే గానీ లాగకూడదు, అని అనుకుంటూ మెల్లగా అంది.

"నాకు ఎబార్షన్ చేయించండి." నిల్చున్న చోట భూమి చీలిపోయి శాశ్వతంగా కూరుకుని పోవాలి అన్నంతగా అన్పించింది, అలా అడుగుతుంటే.

"నాకు తెలియదు" నిర్లక్ష్యంగా అంటుంటే వళ్లు మండిపోయింది.


"అమ్మానాన్నకు తెలిస్తే కుమిలిపోతారు."

"ప్లీజ్..."

"మొగ్గను మొదట్లోనే తృంచివేయటం ఎందుకు... కని, హాయిగా వాడితో ఆడుకునే దానికి..."

గుండెను కత్తితో వరవరకోస్తున్నంతగా అతని మాటల బాధ. అయినా ఓపిక వట్టింది. ఎన్నో నీతులు చెప్పి అతి జాగ్రత్తలు తీసుకునే తను తల్లికాబోతుంటే వారి హృదయఘోష ఎట్లా వుంటుంది? వారికి తన ముఖం ఎట్లా చూపించటం. అదే... అదే తన బాధ. అందుకే అతని ముందు యింకా దేహీ అనటం.

"నాకీ సహాయం చేయి... ప్లీజ్..." అంటూ బెడ్ వైపు చూసింది. ఫాన్‌గాలికి ఫోటో ఒకటి వెళ్లికిలావడింది.



'వక్తృత్వరాణి'

**జి. భార్గవి**

1985 సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన గుంటూరు విద్యార్థిని కుమారి జి. భార్గవి అక్టోబరు 1న ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి వక్తృత్వ పోటీలలో పాల్గొని రాష్ట్రపతి నుండి ప్రశంసా పత్రం అందుకొన్నది.

హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ సైన్స్ కేంద్రం సహకారంతో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక మ్యూజియం ''హరితవిప్లవం – మన భవిష్యత్'' అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలలో కుమారి భార్గవి ప్రథమ స్థానం పొందడంతో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీలో పాల్గొనగలిగింది.

అంతకుముందు జిల్లా స్థాయిలో సహితం ప్రథమ స్థానం సంపాదించడంతో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని, 11 జిల్లాలనుండి వచ్చిన విద్యార్థినులలో మేటిగా ''వక్తృత్వరాణి'' గా గుర్తింపు పొందింది.

రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందిన కుమారి భార్గవికి ఢిల్లీలోని జాతీయ పోటీలలో పాల్గొనే అవకాశం లభించడమేగాక, భారత ప్రభుత్వం నుండి సంవత్సరం పాటు నెలకు రు. 200 చొప్పున ఉపకారవేతనం కూడా లభించింది.

ఇంతకుముందు పాఠశాలలో జరిగిన అనేక పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకొన్న 16 సంవత్సరాల భార్గవికి నాట్యము, నటన, వ్యాసరచన, చిత్రలేఖనం ఇష్టమైన వ్యాపకాలు.

—సి. రేణుక

నగ్నంగా వున్న అమ్మాయి ఫోటో...

"ఏనిమిదవ వేషమనుకుంటాను..."

"త్వరగానే కనుక్కున్నావే..."

"పాపం మరో అమ్మాయి బలిగాబోతుందన్నమాట."

"నాతో జీవితం స్వర్గం అన్నావే... ఆ దశలో వుంది. యిప్పుడు ఆ అమ్మాయి."

పది నిముషాలు మౌనంగా గడిచాయి.

"బాత్ రూంకు వెళ్లివస్తా" అంటూ సందు వైపు నడిచింది. ప్రభాకర్ వుంటుంది రెండు గదుల యిల్లు. ముందుగది వెనుక కొంత ఖాళీ స్థలం వుంది సిమెంటు చేసి. అక్కడ కిచెన్. రెండు గదుల్ని కలుపుతూ పెద్ద నవ్వారు మంచం పట్టే స్థలం. అక్కడ నిలబడి క్షణం ఆలోచించింది. తలుపు తీసుకుని లోపలికి వెళ్లింది. చీకటి గది గావటంతో ఎప్పుడూ బల్బువెలుగుతూనే వుంటుంది. స్విచ్ ఆఫ్‌చేసింది. తను చేసే ఈ పనివల్ల ప్రయోజనం వుంటుందో లేదో అని క్షణకాలం అను కుంది.

ఏదో ఒకటి చేయాలి. తన కక్ష తీర్చుకోవాలి. కత్తిపెట్టి పొడవలేదు. కత్తిపెట్టి వళ్లుకోయాలంటే తగని భయం. హంతకురాలై ఆ జైల్లో మగ్గలేదు. తల్లితండ్రి తన వల్ల ఏ విషయంలోనూ బాధపడకూడదు. అదే తన కోరిక.

వెల్లిగాస్ ఆన్‌లోవుంచింది. తెరిచివున్న చిన్న కిటికీ మూసివేసింది. తలుపులులాగి వేసి అతని దగ్గరకు వచ్చింది.

స్విచ్ వేయాలన్నా అతను లోపలికి నడవాలి. ఈ లోపున బయటకు రాకుండా అతను భగ్గున మండిపో డూ... లోపలికి వెళ్లగానే గాస్ వాసన వస్తే స్విచ్ వేయకుండా జాగ్రత్తపడడూ...

అతను వేసినట్లుగా తనూ ఒక కొత్తరకం గాలం వేసింది. అతను ఎరగా అయితే తన అదృష్టమే...

"ఏమిటి ఎన్ని సార్లు పిలిచినా పలకవు..."

ఉలిక్కిపడి తిరిగి అతన్ని బ్రతిమాలటం మొదలు పెట్టింది. చాలా సమయం అలాగే గడిపింది.

"కొంచెం వాటర్ యిస్తారా..."

"వైనాట్... మంచినీళ్లు తాగి వంపిస్తున్నాను" అల్లరి గా నవ్వుతూ వెళ్లారు.

'నేను అదే అనుకుంటున్నాను.' అని మనసులో అనుకుంది.

బెడ్ మీద వున్న ఫోటోలు, నెగిటివ్స్ వున్న కవరులో వుంచి తీసుకుని బయటకు వచ్చేసింది. గబగబనడిచి రిక్షా ఎక్కింది. సెంటర్‌లో దింపమని చెప్పి మరో రెండు నిముషాలు వుండి యింకో రిక్షా మాట్లాడుకుని రూమ్‌కు దగ్గరిలోవున్న 'పోస్టాఫీస్'కు అని ఎక్కికూర్చుంది. పోస్టా ఫీస్ మరికొన్ని దూరంలో వుందనగా తొంగి చూసింది... కళ్లు మెరిశాయి. యింటిముందు గుంపులు గుంపులుగా జనం.

'ప్చ్. బ్రతకటం కష్టం...' ఎవరో అంటున్న మాట ఎంతో తీయగా విన్పించింది.

ఆ రిక్షా దిగి మరో రిక్షాలో యింటికి వచ్చేసింది. అప్పటికే విషయం తెల్సిన తండ్రి తెగ కంగారు పడిపోతుంటే పాపం అతని గురించి తెలియదు గదా అని జాలిపడింది. ఏడుస్తూ తల్లి చెబుతుంటే నిర్ల క్ష్యంగా విన్నది స్రవంతి.

* * *

స్రవంతికి విషయం తల్లితండ్రికి చెప్పక తప్పదనిపించలేదు. అతను చనిపోయి పదిరోజులవు తుంది. కడుపులోని అతని ప్రతిరూపం పెరిగిపోతుంది. అతని చావులాగే తన ఎబార్షన్ కూడా గుట్టుగా జరిగిపో వాలి. తను ఒక్కతి చేయించుకోలేదు. ఎంత గోలో ఎన్ని మాటలో అని భయపడింది ఒకవైపు.తల్లితండ్రి తనను అర్థం చేసుకుంటారన్పించింది మరోవైపు.

ఆ రాత్రి యిద్దర్నీ డాబా మీదికి తీసికెళ్లి విషయం చెప్పింది. అతను చనిపోవటానికి తనే కారకురాలని చెప్పింది. అతను మోసం చేసి తల్లిని చేసిన విషయం చెప్పింది. యిద్దరూ క్షణకాలం భయపడి పోయారు రెండు విషయాలూ ఒకేసారి వినటంతో.

అరగంట తర్వాత అన్నారు భానుమూర్తి.

"నువ్వు చేసిన తప్పు ఏమీలేదు. వాడికి తగిన శాస్తిచేశావ్. నీ జీవితం నుండే గాదు ఎంతోమంది ఆడపిల్లల్ని మోసం చేస్తున్న అతని శాశ్వతంగా నాశనం చేశావ్. చీడపురుగును నలిపిపారేశావ్. నువ్వునలతగా వుండటంతో మా యిద్దరికీ అనుమానం వచ్చింది. ఈ విషయంలో వచ్చిందిగానీ అతని విషయంలో మాత్రం రాలేదు.

"బాధపడకు స్రవంతీ ధైర్యంచెడకు. జగదా... రేపు అమ్మాయిని తీసికెళ్లి ఎబార్షన్ చేయించి తీసుకొద్దాం."

"ఈ వూళ్లోనా..."

"యిక్కడగాదే... చాలా దూరం తీసికెళ్దాం. స్రవంతీ... అమ్మలూ... ఈ చెడ్డరోజుల్ని మర్చిపో. నీ మాటలు వినకుండా అతన్ని నమ్మటంలో మా పొరపాటు కొంతవుంది. కానీ అతను యిలా అంటే నమ్మబుద్ధి అవటంలేదు. ఎంతగానో నమ్మించాడు అందర్నీ యిక నువ్వు నిశ్చింతగా వుండు" భుజం చుట్టూచేయివేసి దగ్గరికి పొదువుకుంటున్న తండ్రివడిలో తలదాచుకుని మౌనంగా రోదించింది.

తప్పు జరిగితే ఆ తప్పు మరింత పటిష్ఠపడేట్లు ప్రవర్తిస్తారే తప్ప యిలా నింపాదిగా ఆలోచించి ఒక జీవితాన్ని నిలబెట్టేవాళ్లు ఎంతమంది వుంటారు. అదీ కన్న తల్లితండ్రులు. తల్లి చెంపలు, నుదురు నిమురు తుంటే ఎన్నోరోజుల నుండి లేని ప్రశాంతత ఆ క్షణాన కలిగింది స్రవంతికి— ☐



కార్మిక ఉద్యమవాది

**బి. లీలారెడ్డి**

ఈనాడు స్త్రీలు అన్ని రంగాలలోనూ ప్రముఖ పాత్ర వహిస్తూ తమ ప్రతిభను కనబరుస్తున్నారు. అటువంటి వారిలో ముఖ్యంగా చెప్పుకోదగిన మహిళ కార్మిక ఉద్యమవాది శ్రీమతి బి. లీలారెడ్డి కేంద్రప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న ఈమె అన్యా యాన్ని ఎదిరించి, తోటివారి బాగుకోసం పాటు పడటం, అనుకున్నదాన్ని సాధించాలనే పట్టుదల- ఈ లక్షణాలన్నీ ఆమె తండ్రిగారి తర్ఫీదులో సంక్రమించాయని సగర్వంగా చెప్పుకుంటారు. 1980వ సంవత్సరంలో కార్మిక ఉద్యమంలో ఆమె చూపిన ప్రతిభ, చురుకుదనం గమనించిన యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆమెను ప్రోత్స హించి, కార్మిక ఉద్యమవాదిగా రూపొందించా రని ఆమె చెప్పారు.

శ్రీమతి లీలారెడ్డి సైన్సులో పట్టభద్రురాలు. 1980 సంవత్సరం నుండీ దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ సభ్యురాలిగా పనిచేస్తున్న ఈమె వర్కర్స్ టీచర్ ట్రైనింగ్ కోర్సు, ట్రేడ్ యూనియన్ ఎడ్యుకేటర్ ట్రైనింగ్ కూడా పూర్తి చేశారు. మనదేశంలో స్త్రీలలో కార్మిక ఉద్యమ వాదులు చాల తక్కువ మంది ఉండటానికి కారణం తగినంత ప్రోత్సాహం, సహకారం, మానసిక ధైర్యం లోపించడమే అని లీలారెడ్డి అభిప్రాయం.

ఈమె ఆదర్శ గృహిణి. ఇద్దరు బిడ్డల తల్లి. జంట నగరాలలోనే కాక ఆంధ్ర రాష్ట్రంలోనే మంచి కార్మిక ఉద్యమవాదిగా పేరు గాంచిన శ్రీమతి లీలారెడ్డి భవిష్యత్తులో స్త్రీలకు కార్మిక ఉద్యమవాదులుగా శిక్షణ నిచ్చే ప్రత్యేక విభాగం రూపొందించాలన్నది తన ఆశయం అన్నారు.

—కె. ఇంద్రాణీ రత్నాకర్